తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి

ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం

ద్వితీయ భాష – తెలుగు : భాగం – II

మాదిరి ప్రశ్నపత్రం

(w.e.f. 2026-27)

సమయం : 3 గంటలు **మార్కులు : 80**

గమనిక : ప్రశ్నపత్రం ప్రకారం సమాధానాలను వరుసక్రమంలో రాయాలి.

I. ఈ కింది పద్యాలలో **ఒకదానిని** పాదభంగం లేకుండా పూరించండి. (1×4=4)

1. బలియుండా ..... మేపారఁగన్.
2. చదువది యెంత ..... భాస్కరా!

II. ఈ కింది ప్రశ్నలలో **ఒకదానికి** 15 వాక్యాల్లో సమాధానం రాయండి. (1×5=5)

1. ఏనుగు లక్ష్మణకవి అందించిన నీతులు తెలుపండి.
2. 'ఆ పల్లె జాడ ఏడ?' కవిత సారాంశాన్ని వివరించండి.

III. ఈ కింది ప్రశ్నలలో **ఒకదానికి** 15 వాక్యాల్లో సమాధానం రాయండి. (1×5=5)

1. మాటలు ఎలా పుడతాయో సోదాహరణంగా వివరించండి.
2. పేర్వారం జగన్నాథం అధిక్షేప కవిత్వమును వివరించిన తీరు తెలుపండి.

IV. ఈ కింది వానిలో **రెండింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. (2×3=6)

1. మాయరవి యేల క్రుంకఁడొకో?
2. వనితఁ గూడి యేఁగె వనమునకును.
3. ఉప్పులేక రుచి పుట్టఁగ నేర్చునటయ్య భాస్కరా!
4. రాకాసి రూపాన రంజిల్లుతున్నాడు.

V. ఈ కిందివానిలో **రెండింటికి** సంక్షిప్త సమాధానాలు రాయండి. (2×3=6)

1. పూలు పండ్లకు సంబంధించిన పొడుపు కథలను గురించి తెలుపండి.
2. కెనడాకు ఆ పేరెట్లా వచ్చింది?
3. పర్‌ధాన్ అనే మాటను పరిచయం చేయండి.
4. బోనం ప్రత్యేకతను తెలియజేయండి.

VI. ఈ కిందివానిలో **రెండింటికి** సంక్షిప్త సమాధానాలు రాయండి. (2×2=4)
(గద్యపాఠ్యాంశ రచయితలు)

1. పేర్వారం జగన్నాథం గురించి సంక్షిప్తంగా వివరించండి.
2. కసిరెడ్డి వెంకటరెడ్డి జీవిత విశేషాలను తెలుపండి.
3. ముదిగొండ ఈశ్వర్‌చరణ్ రచనలను తెలుపండి.
4. ఉట్నూరు సాహితీ వేదిక ద్వారా మెస్రం మనోహర్ నిర్వహిస్తున్న పనులేమిటి?

VII. ఈ కింది ప్రశ్నలకు ఏకపద/ఏకవాక్య సమాధానాలు రాయండి. (5×1=5)
(పద్యభాగం నుండి)

1. దాశరథి అని ఎవరిని పిలుస్తారు?
2. అందెశ్రీ అసలు పేరేమిటి?
3. నీడలాగా వెంట వచ్చేది ఏమిటి?
4. పల్లె ఎలా రమ్మని పిలిచేది?
5. సింహాసన ద్వాత్రింశికను రాసిన కవి పేరేమిటి?

VIII. ఈ కింది ప్రశ్నలకు ఏకపద/ఏకవాక్య సమాధానాలు రాయండి. (5×1=5)
(గద్యభాగం నుండి)

1. పొడుపు కథలు మానవాళికి ఏం అందిస్తున్నాయి?
2. 'కంగారూ' అనేది ఏ దేశపు జంతువు?
3. దురాడీ అనే పేరు ఏ పండుగను సూచిస్తుంది?
4. సాక పోయడం అంటే ఏమిటి?
5. బోయి భీమన్న రాసిన అధిక్షేప శతకం ఏమిటి?

IX. ఈ కింది ప్రశ్నలలో **ఐదింటికి** సంక్షిప్త సమాధానాలు రాయండి. (5×2=10)

1. తుకారాంకు లండన్‌లో ఏమని మారుపేరు వచ్చింది? ఎందుకు వచ్చింది?
2. గురురావు తుకారాంల మధ్యనున్న తారతమ్యం ఏమిటి?
3. శ్రీపతిరావుకు దేవయాని ఏ సందర్భంలో సహాయం చేసింది?
4. దేవయాని దేనినుండి విముక్తిని కోరుకుంది?
5. దొంగలు కథ ఆధారంగా నిజమైన దొంగలు ఎవరో తెలుపండి.
6. బీరప్పను అధికారులు ఎలా దోపిడీ చేయాలని చూసారు?
7. రాజు చేసిన దుర్మార్గాల గురించి తెలుపండి.
8. సుఖూ రాజును ఎందుకు ఎదిరించాడు?

X. ఈ కిందివానిలో **ఒకదానికి** సమాధానం రాయండి. (1×6=6)

1. మీ కళాశాల నుండి నీవు వెళ్ళిన విహారయాత్ర గురించి తల్లిదండ్రులకు లేఖ రాయండి.
2. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం కొరకు జిల్లా కలెక్టర్ గారికి లేఖ రాయండి.

XI. ఈ కింది పదాలలో **మూడింటిని** విడదీసి, సంధిపేరు రాయండి. (3×2=6)

1. కృతార్థుడు
2. పరోపకారము
3. ప్రత్యక్షము
4. దిక్కెవరు
5. అందకుండగ
6. పొరలుగమ్మి

XII. ఈ కింది పదాలలో **మూడింటికి** విగ్రహవాక్యాలు రాసి, సమాసాల పేర్లు రాయండి. (3×2=6)

1. చపలాక్షి
2. అనుదినము
3. దానధర్మములు
4. కోటివిద్యలు
5. మట్టిముంత
6. తల్లిగర్భము

XIII. ఈ కింది జాతీయాలలో **మూడింటికి** అర్థం రాసి, సొంతవాక్యాల్లో ప్రయోగించండి. (3×2=6)

1. నత్తనడక
2. కడుపుమంట
3. పక్కలో బల్లెం
4. అరచేతిలో వైకుంఠం
5. కళ్ళు నెత్తికెక్కడం
6. బురద జల్లడం

XIV. ఈ కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (3×1=3)

(పద సంపద)

1. 'పేర్మి' పదానికి పర్యాయ పదాలు రాయండి.
2. 'నరుడు' పదానికి నానార్థాలు రాయండి.
3. 'నీరజం' పదానికి వ్యుత్పత్యర్థము రాయండి.

XV. ఈ కింది ప్రశ్నలలో **మూడింటికి** ఒక వాక్యంలో సమాధానాలు రాయండి.

(భాషాభాగాలు) (3×1=3)

1. సర్వనామం అనగానేమి?
2. 'ఆహా' అన్నది ఏ భాషాభాగం?
3. విశేషణానికి ఒక ఉదాహరణ ఇవ్వండి.
4. 'రాము గ్రంథాలయానికి వెళ్ళాడు' వాక్యంలోని క్రియ ఏమిటి?
5. నామవాచకానికి గల మరో పేరేమిటి?

❖❖❖